
నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 22 నవంబర్ 2023 | NIZAMABAD | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 22, 2023 | | PAGES







## కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నం..

# దొంగలకు అప్పజెప్పం




- 50 ఏండ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా చేసింది కేసీఆరే
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ కుట్రలు
- కేసీఆర్‌ను ఢీకొట్టే మొనగాడే లేడు
- హ్యాట్రిక్ సీఎంగా చరిత్ర సృష్టించడం ఖాయం
- తెలంగాణ ఉద్యమకారుడు సుజీత్‌సింగ్ ఠాకూర్

11 లో..

# ఏసీబీకి చిక్కిన ఏవో



- ఫెర్టిలైజర్ షాపు యజమాని నుంచి లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- వలపన్ని పట్టుకున్న అధికారులు

10 లో..

## గజదొంగ ఏనుగు


# రవీందర్‌రెడ్డితో జాగ్రత్త



- ఎర్రాపహాడ్‌లో మా భూములను కబ్జా చేశాడు
- మేం తరిమేస్తే బాన్సువాడకు వచ్చిండు
- కాంగ్రెస్ అభ్యర్థిపై సొంత గ్రామ దళితుల ఆరోపణలు

-వివరాలు 11 లో..

విలేకరుల సమావేశంలో రవీందర్‌రెడ్డి అక్రమాలను వివరిస్తున్న బాధితులు




- రైతుల పాలిట భస్మాసుర 'హస్తం'..
- 24 గంటల కరెంట్ వృథా అట
- మూడు గంటలు సరిపోతుందన్న రేవంత్
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని పిచ్చికూతలు
- ఓటుతో కాంగ్రెస్‌కు 'షాక్' ఇస్తామంటున్న రైతులు

### బోర్లకాడ పండుకునే బాధలు పోయినయ్..

కాంగ్రెస్ పాలనలో రాత్రిపూట కరెంటు ఇస్తుండే. బోర్లకాడ పండుకునే పరిస్థితి ఉండే. గత తొమ్మిదేండ్లుగా ఆ కష్టాలు లేకుండా సీఎం కేసీఆర్ నిరంతర కరెంటు ఇచ్చిండు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు వచ్చి కొత్తగా మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్తుంండ్రు. అట్లనే 10హెచ్‌పీ మోటర్లు వాడాలని ఉచిత సలహా ఇస్తుంండ్రు. వాళ్లకు ఏమైనా బుద్ధిందా.. అట్లాంటి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చే ప్రసక్తే లేదు.

**- అల్లూరి ఎర్రన్నరెడ్డి, అర్గుల్ రైతు, జక్రాన్‌పల్లి మండలం**

కాంగ్రెస్ వ్యాఖ్యలపై అన్నదాతల ఆగ్రహం

## మూడు గంటలిస్తే

# మునుగుడే




మధ్య పేజీల్లో

**ఉచిత విద్యుత్‌పై** కాంగ్రెస్ నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై రైతాంగం మండిపడుతున్నది. మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండుడు ఖాయం.. తాము మునుగుడు ఖాయమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. 24 గంటల కరెంట్ వృథా అని, ధరణి ఎత్తేస్తామన్న కాంగ్రెస్‌ను ఎన్నికల్లో మట్టి కరిపిస్తామని అన్నదాతలు స్పష్టంగా చెబుతున్నారు. 'కేసీఆర్ సారు సీఎం అయినంకనే రైతు బతుకు బాగువడ్డది. కాంగ్రెసోళ్లు ఇప్పుడు వచ్చి మళ్లీ మమ్మల్ని ఆగం జెయ్యనీకి సూత్తుంండ్రు. మూడు గంటల కరెంట్‌తోని ఎవుసం ఎట్ల నడుత్తది. ఉన్న మోటర్లు పీకి పది ఎస్సర్ల మోటర్లు పెట్టుమన్నోడికి తలకాయ ఉన్నదా..? ధరణితోని రైతులకు ఎంత సౌలత్‌గా ఉన్నది. నిమిషాలల్ల రిజిస్ట్రేషన్లు అయిపోతున్నయ్. గంత సౌలత్ ఉన్న ధరణిని ఎత్తెత్తమని చెప్పేటోనికి ఎంత ధైర్యం' అని రైతులు ప్రశ్నిస్తున్నారు. 'ఎవడన్న రైతులకు మంచి చేస్తామని చెప్పి ఓట్లడుగుతారు.. కాంగ్రెసోళ్లేమో మిమ్మల్ని ముంచుతామని ఓట్లు అడుగుతున్నారు. యాభై ఏండ్ల పాలనల మేం పడ్డ కష్టాలు యాది మరువలె. పొలం కాడ జాగారం జేసిన దినాలూ మరిసిపోలె. కాంగ్రెసోళ్లను ఇంకా నమ్మేదే లేదు. ఓటేసేది అంతకన్నా లేదు. రైతులను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్న కేసీఆర్ సారేకే మా ఓటు అని' అన్నదాతలు కుండబద్ధలు కొడుతున్నారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 21